క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని కొల్ముంతలపహాడ్ స్టేజ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన నర్రా యాదయ్య కుటుంబానికి ఎస్పీఎల్ యూత్ క్రికెట్ టీం సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులకు రూ.34వేల నగదును మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘమ్ మురళి, రాజ్, శ్యామ్సుందర్, ఎండీ.లతీఫ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో ఉచిత వైద్యపరీక్షలు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం అవంతీపురంలో శ్రీసాయిదత్తా వృద్ధాశ్రమంలో మంగళవారం జనయేత్రి ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ మునీర్ కుమార్తె సాదియా మహేక్ జన్మదినం సందర్భంగా వృద్ధులకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన రోజు, పెళ్లి రోజుల్లో వృద్ధులకు ఏదో ఒక సేవ చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు మోహన్రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోగులు సందీప్, జనయేత్రి నల్లగొండ అధ్యక్షులు నర్సింహా, అరవిందు, శ్వేతా పాల్గొన్నారు.

స్నేహితుడికి ఆర్థిక సాయం

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలోని కమలానెహ్రూ ఆస్పత్రిలో అనారోగ్యంతో మంచాన పడి చికిత్స పొందుతున్న మంగళ అంజికి స్నేహితులు స్థానిక కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ చేతులు మీదుగా రూ.5వేల నగదు అందజేశారు. పైలాన్కాలనీలోని ప్రభుత్వ ఆదర్శ ఉన్నతపాఠశాలలో1992–93 పదవతరగతి కలిసి చదువుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుసుకున్న తోటి విద్యార్థులు నగదును అందజేశారు.

భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

హాలియా : సమాజంలోని ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు. మంగళవారం హాలియా పట్టణంలోని షిర్డీ సాయి మందిరంలో నిర్వహించిన 18వ వార్షికోత్సవ ఉత్సవాల్లో ఆయన పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బుసిరెడ్డి పాండురంగారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. సాయంత్రం షిర్డీ సాయినాథుడిని పల్లకిలోకి కూర్చొబెట్టి హాలియా పట్టణంలోని పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల వైస్ ఎంపీపీ దిలీప్రెడ్డి, ఆలయ చైర్మన్ శేఖర్, కార్యదర్శి సక్రునాయక్, కోశాధికారిశివకుమార్, గురుస్వామి మోహన్రావు, ఆలయ ధర్మకర్త సుబ్బారావు, చిట్టిపోలు యాదగిరి, బాలకృష్ణ, ఉన్నారు.

ఎన్నికలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

మిర్యాలగూడ అర్బన్ : ఎన్నికలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్బీఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ నిషత్ తబస్సుమ్ అన్నారు. మంగళవారం ఎన్నికల విధానంపై విద్యార్థులకు మాక్ ఎన్నికలను నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అయ్యన్న, శ్రీనివాస్రెడ్డి, యామిని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో యాదవులకు సముచిత స్థానం

హాలియా : యాదవులకు సముచ్చిత స్థానం కల్పించిన ఘనత సీఎం కేసీఆర్కే దక్కుతుందని యాదవ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చల్లా కోటేష్ యాదవ్ అన్నారు. మంగళవారం హాలియాలోని ఎమ్మెల్యే నివాసం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు చేగొండి కృష్ణ, లక్ష్మణ్, అభినయ్, ఇస్రాజ్ కోటేష్, రామలింగం, భాస్కర్, వెంకటేష్, వెంకట్, కోటయ్య, శ్రీను, మురళి, రాము, సైదులు, మల్లయ్య పాల్గొన్నారు.

రైతుల ఆర్థికాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి

త్రిపురారం : రైతుల ఆర్థికాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సత్యానారాయణ పురం గ్రామంలో మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి నాగార్జునసాగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా నోముల భగత్ యాదవ్ను భారీమెజార్టీలో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీను, ఉప సర్పంచ్ వెంకన్న, వెంకన్న, శ్రీనివాస్, సుబ్రమణ్యం, సైదులు, లింగయ్య, గణేష్, పాల్గొన్నారు.

యువత బీఆర్ఎస్కు బుద్ధి చెప్పాలి

త్రిపురారం : నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి యువత ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని త్రిపురారం మండల కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షుడు పీబీ రవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో యువజన సంఘం సభ్యులతో కలిసి నాగార్జునసాగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా కుందూరు జైవీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నగిరి శ్రీనివాస్, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ది పేదల ప్రభుత్వం

- మిర్యాలగూడ బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్

మాడుగులపల్లి : బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని బీఆర్ఎస్ మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్రావు అన్నారు. మాడుగులపల్లి మండలం కుక్కడం, గంధ్రవానిగూడెం, తోపుచర్ల, పుచ్చకాయలగూడెం, కల్వలపాలెం, చర్లపాలెం, భీమనపల్లి గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ పని చేస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తూ పంటలను కొనుగోలు చేస్తుందన్నారు. రాబోయే ఐదేళ్లలో రైతుబంధును రూ.10వేల నుంచి 16 వేలకు పెంచుతామన్నారు. సౌభాగ్యలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలందరికీ నెలకు రూ.3వేలు, రేషన్కార్డులపై సన్న బియ్యం సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. దళితులను గత ప్రభుత్వాలు కేవలం ఓట్ల కోసమే వాడుకున్నారని వారి అభివృద్ధి కోసం ఆలోచించలేదన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, ఆయా గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ నేతలు అలుగుబెల్లి అమరేందర్రెడ్డి, నిమ్మల నవీన్రెడ్డి, మండల అధ్యక్షుడు బాబయ్య, వేములపల్లి పీఏసీఎస్ చైర్మన్ రాములుగౌడ్, పెరుమాళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాడుగులపల్లి : కుక్కడంలో మాట్లాడుతున్న భాస్కర్రావు చిత్రంలో అలుగుబెల్లి అమరేందర్రెడ్డి

మిర్యాలగూడ : పార్టీలో చేరిన కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. మంగళవారం పట్టణంలోని బంగారుగడ్డ కాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకుడు కంచర్లకుంట్ల దయాకర్రెడ్డి ఆధ్వర్యంలో వందమంది కార్యకర్తలు నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో బీఆర్ఎస్లో చేరారు. పార్టీలో చేరిన వారికి సిద్ధార్థ పార్టీ కండువా కప్పి ఆహ్వానించి మాట్లాడారు. ఈనెల 30న నిర్వహించే ఎన్నికల్లో నల్లమోతు భాస్కర్రావు గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, నాయకులు పెద్ది శ్రీనివాస్గౌడ్, ఎండి.కరీం, నరసింహారెడ్డి, రామకృష్ణారావు, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

సిద్ధార్థ ప్రచారం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్రావును గెలిపించాలని ఆయన తనయుడు, బీఆర్ఎస్ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి దుకాణాలకు, ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈనెల 30న ప్రజలందరూ ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి నలమోతు భాస్కర్రావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లుగౌడ్, ఎంపీటీసీ సోము సైదిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : దయాకర్రెడ్డికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్లోకి ఆహ్వానిస్తున్న సిద్ధార్థ



దామరచర్లలోని దుకాణాదారులను ఓటు అభ్యర్థిస్తున్న నల్లమోతు సిద్ధార్థ

గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా

- నాగార్జునసాగర్ కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్రెడ్డి

నిడమనూరు : తనను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తానని నాగార్జునసాగర్ కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్రెడ్డి అన్నారు. మండలంలోని నాన్ఆయకట్టు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలోని ఊట్కూర్లో ఉదయం మొదలైన ప్రచారం రాత్రి వెంగన్నగూడెంలో ముగిసింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ముప్పారం, ఊట్కూర్, బంటువారిగూడెం, ఎర్రబెల్లి గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని గర్భిణులు డెలవరీ కోసం వాహనాల్లో వెళ్తే ఈ రోడ్ల పైనే పరుడు అవుతుందనే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నందికొండవారిగూడెంలో గోవు పిచ్చమ్మ అనే వృద్ధురాలు జైవీర్రెడ్డి ప్రచారం రథం వద్దకు వచ్చి జానారెడ్డి కొడుకు ఏడయ్యా అంటూ అడిగింది. అక్కడ ఉన్న వారు ఆమెను తీసుకెళ్లి జానారెడ్డి కొడుకు జైవీర్రెడ్డి అంటూ చూపించారు. తనను వెతుకుంటూ వచ్చిన వృద్ధురాలిని ఆయన ఆప్యాయంగా పలకరించి ఆమె ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి, రంగశాయిరెడ్డి, రఘువీర్రెడ్డి, మాజీ జడ్పీటీసీ మల్లయ్య, మాజీ ఎంపీపీ వెంకటరమణ, మాజీ మార్కెట్ చైర్మన్ వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సత్యం, శివమారయ్య, పాల్గొన్నారు.



నిడమనూరు : ఊట్కూర్లో జైవీర్రెడ్డి గజమాలతో సత్కరిస్తున్న సర్పంచ్ నర్సింగ్ విజయ్కుమార్

కాంగ్రెస్తోనే పేదలు, రైతులకు మేలు

పెద్దవూర : కాంగ్రెస్ పార్టీతో నిరుపేదలకు, రైతులకు మేలు జరుగుతుందని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని జయరాంతండాకు చెందిన బీజేపీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రమావత్ దేవ్సింగ్తో పాటు పలువురు మాజీ మంత్రి జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలను కప్పి కాంగ్రెస్లోకి ఆహ్వానించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, మాజీ ఎంపీపీ శంకర్నాయక్, శ్రీనునాయక్, సోమ్లా, భీమా పాల్గొన్నారు.



పెద్దవూర : పార్టీలో చేరిన వారితో మాజీ మంత్రి జానారెడ్డి



నిడమనూరు : నందికొండవారిగూడెంలో వృద్ధురాలి ఆశీర్వాదం తీసుకుంటున్న జైవీర్రెడ్డి

ప్రగతిని చూసి పట్టం కట్టండి

- నాగార్జునసాగర్ బీఆర్ఎస్ నోముల భగత్

తిరుమలగిరి(సాగర్): ప్రగతిని చూసి ఓటెయ్యాలని, గతంకన్నా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నోముల భగత్కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం తిరుమలగిరి (సాగర్) మండలంలోని పలుతాండాలు, గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నుంచి ఎలక్షన్ సమయంలో సూట్కేసులలో డబ్బులు తెచ్చి ఓట్లు కొనాలని చూస్తున్న కాంగ్రెస్ వాళ్లకి అండగా ఉంటారా ప్రజలు ఆలోచన చేయాలని భగత్ కోరారు. ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా భగత్ను గెలిపిస్తే మీకు అంగా నిలబడతాడన్నారు. ఆపదలో, ఆనందసమయాల్లో పిలిస్తే పలికే వ్యక్తి భగత్ అని, అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. వలస పక్షులు కాంగ్రెస్ నాయకులని, ఎన్నికలు ఆయిపోగానే సూట్కేసులు సర్దుకోని వెళ్తారన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ భగవాన్, జెడ్పీటీసీ సూర్యబాష్యనాయక్, రామచంద్రనాయక్, బాబురావునాయక్, జువ్వాజి వెంకటేశం, బిక్ష్యనాయక్, మాజీ ఎంపీపీలు అల్లిపెద్దిరాజు, ఏడుకొండలు పిడిగం నాగయ్య, గజ్జెల శ్రీనివాస్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి : నేతాపురంలో ప్రజలనుద్ధేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్

భగత్ను గెలిపించాలని తల్లి ప్రచారం

హాలియా : అనుముల మండలంలోని హజారిగూడెం, నాయుడుపాలెం, చల్మారెడ్డిగూడెం, మధారిగూడెం గ్రామాల్లో పార్టీ నాయకులతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి భగత్ తల్లి లక్ష్మి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ పార్టీ గెలిపిస్తే చేపట్టే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ ప్రజలను ఓట్లు అడిగారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సత్యం, నాయకులు వెంకటయ్య, సైదులు ఉన్నారు.



తిరుమలగిరి : సమావేశం దగ్గరకు ర్యాలీగా వెళ్తున్న ప్రజలు



హాలియా : మధారిగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి భగత్ తల్లి నోముల లక్ష్మి

పనిచేసే నాయకుడినే గెలిపించుకోవాలి

- మిర్యాలగూడ సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ : మన సమస్యలను పరిష్కరించి, భవిష్యత్తులో మన కోసం పనిచేసే నాయకులను అసెంబ్లీ ఎన్నికలో గెలిపించుకోవాలని సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రకాశ్నగర్, గణేష్నగర్, రవీంద్రనగర్కాలనీ, హనుమాన్పేట, అశోక్నగర్, సంతోష్నగర్, కృష్ణకాలనీ, శాంతినగర్, సీతారాంపురం, చాకలి బజార్ ప్రాంతాల్లో విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలం పాటు అధికారంలో ఉన్న ఎమ్మెల్యే భాస్కర్రావు రియల్ఎస్టేట్ పేరుతో కోట్ల రూపాయలు సంపాదించాడని, ఏనాడూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడలేదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి సీపీఎం మద్దతుతో రవీంద్రనగర్లో కౌన్సిలర్గా గెలిపిస్తే ఆ వార్డును పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేష్, నాయకులు బావండ్ల పాండు, దేశీరాం నాయక్, మల్సూర్, నిరంజన్, జగన్నాయక్, పాషా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



రంగారెడ్డికి పూలమాల వేసి స్వాగతం పలుకుతున్న మహిళలు

కాంగ్రెస్ నుంచి సీపీఎంలోకి మాజీ కౌన్సిలర్

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని ముత్తిరెడ్డి కుంటకు చెందిన మాజీ కౌన్సిలర్ చెనగాని యాదగిరి మంగళవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన ఆయన ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి సమక్షంలో సీపీఎంలో చేరారు. కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్లో చేరిన ఆయన మాట్లాడుతూ ఆ పార్టీలో వ్యక్తులకు గౌరవం లేకుండా పోయిందని, కాంగ్రెస్ పార్టీలో చేరి పెద్ద తప్పు చేశానన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు మల్లేశ్, వెంకటేశ్వర్లు, గౌతంరెడ్డి, పాండు, పాల్గొన్నారు.



మాజీ కౌన్సిలర్ యాదగిరికి సీపీఎం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జూలకంటి రంగారెడ్డి

'లాల్, నీల్ ఐక్యతతో రంగారెడ్డిని గెలిపించుకుంటాం'

మిర్యాలగూడ : లాల్, నీల్ ఐక్యతతో సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డిని గెలిపించుకుంటామని బీఎస్పీ నాయకులు పుట్టల దినేష్, క్రాంతికుమార్, రమేష్ తెలిపారు. మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ అభ్యర్థి జూలకంటి రంగారెడ్డితో కలిసి మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న రంగారెడ్డికి తమ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. ఏనుగు గుర్తు బ్యాలెట్ పేపర్లో లేకపోవడం వల్ల పేద ప్రజల కోసం పోరాడే వారికి మద్దతు ఇవ్వాలని నియోజకవర్గ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించిందన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గొంతు ఎత్తేందుకు నాయకుడు ఉండాలని ఉద్దేశ్యంతో రంగారెడ్డికి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటూ పేద ప్రజల అభివృద్ధి కోసం రంగారెడ్డి పోరాటాలు చేస్తున్నారని అన్నారు. ఆయన గెలుపు కోసం శాయశక్తులు కృషి చేస్తామన్నారు. సమావేశంలో బీఎస్పీ నాయకులు ఇంద్రపల్లి సైదులు, బైరం సైదులు, ప్రమోద్, కట్టా సైదులు, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

- దేవరకొండ బీజేపీ అభ్యర్థి లాలునాయక్

చింతపల్లి : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ దేవరకొండ అభ్యర్థి కేతావత్ లాలునాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని కుర్రంపల్లి నుండి మాల్ వెంకటేశ్వరనగర్ వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ఎమ్మెల్యేలు అధికారంలో ఉన్న సమయంలో చేసిందేమీ లేదన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు శివర్ల రమేశ్యాదవ్, జిల్లా కార్యదర్శి చెనమోని రాములు, నర్సింహా, రాజేష్సాగర్, బ్రహ్మచారి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



కుర్రంపల్లిలో ప్రచారం చేస్తున్న బీజేపీ అభ్యర్థి లాలునాయక్

రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



పెద్దఅడిశర్లపల్లి : దుగ్యాలలో ఓటు అడుగుతున్న కాంగ్రెస్ అభ్యర్థి బాలునాయక్

పెద్దఅడిశర్లపల్లి, కొండమల్లేపల్లి : రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణీఏవిరెడ్డి ఆధ్వర్యంలో మేడారం, పెద్దగట్టు, నంభాపురం, రంగారెడ్డిగూడెం, ఘట్నెమళిపురం, అక్కంపల్లి, దుగ్యాల, పిల్లిగుంటతండా, బాలాజీనగర్, తిరుమలగిరి, అంగడిపేట, ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణీఏవిరెడ్డి, మండల అధ్యక్షుడు యల్లయ్యయాదవ్, కాంగ్రెస్ నాయకులు బోడ్యానాయక్ పాల్గొన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble supreme Court in WP (Civil) No: 536 of 2011 (Pubic Interest Foundation & Ors Vs Union of India & Anr)

Name and address of Candidate : **BALU NAIK NENAVATH, S/o. Laskaru, Age : 51 years, Occupation: Business and Agriculture, R/o. H.No: 4-31, Suryathanda Village of Devarakonda Mandal, Nalgonda District.**

Name of the Political Party : **INDIAN NATIONAL CONGRESS (INC)**

Name of the Election : **LEGISLATIVE ASSEMBLY ELECTIONS OF TELANGANA STATE 2023.**

Name of the Constituency : **86- DEVARAKONDA (ST)**

I, Balu Naik Nenavath a candidate for the above mentioned election; declare for Public Information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of Case (s)	Section (s) of Acts concerned and brief description of offence(s)
1.	Hon'ble Additional JFCM Court Devarakonda.	C.C. No. 326 of 2023 FIR No. 47 of 2023 of Devarakonda Police station.	For Appearance	Case under sections 143, 341, 34 IPC On. 15.02.2023 at about 16.15 hours some Congress party leaders under the leadership of Balu Naik Nenavath formed an unlawful assembly and staged Dharna in front of DSP Office Devarakonda without maintaining social distance and not wearing masks and likely to spread infection of decease. As such case was registered.
2.	Not Applicable.	FIR. No.104 of 2021 of Gurrampode Police station, Gurrampode Mandal, Nalgonda District.	Case is under investigation	Under section 269, 188 IPC and Section 57 of Disaster Management Act -2005. On 11.04.2021 at 12.10 hours one Gattupally Manipal Reddy and BaluNaik along with all congress party activists attended Nagarjuna Sagar by elections campaign program in Covid-19 Pandemic situation by knowing Pandemic rules. As such this case was registered.
3.	- NIL -	- NIL -	- NIL -	- NIL -

(B) Details about cases of conviction for criminal offences

Sl. No	Name of Court & date(s) of order(s)	Description of offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
1.	Not Applicable	Not Applicable	Not Applicable
2.	Not Applicable	Not Applicable	Not Applicable
3.	Not Applicable	Not Applicable	Not Applicable

- In the case of election to Council of States of Election to Legislatives Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- BALU NAIK NENAVATH
86 - Devarakonda (ST)